సాక్షి
తెలుగు దినపత్రిక

**Friday, January 21st, 2011**

# రాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్నందుకు పులకిస్తున్నా ..

బెంగళూరు, న్యూస్‌లైన్ : బసవణ్ణ, పురందర దాసు, కనకదాసు వంటి పుణ్య పురుషులకు, ఎంతో మంది విజ్ఞానులకు, విద్యా నిపుణులకు, ఉత్తమ రాజకీయ నాయకులకు జన్మనిచ్చిన కర్ణాటకలో గవర్నర్‌గా పనిచేస్తున్నందుకు పులకిస్తున్నానని గవర్నర్ హన్సరాజ్ భరద్వాజ్ అన్నారు. మహావీర్ జైన్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని 'కర్ణాటక రాజకీయాలు' అనే పుస్తకాన్ని విడుదల చేసి ప్రసంగించారు. న్యాయవాదిగా ఉన్నప్పుడు అనేక రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి భౌగోళిక, రాజకీయ, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేసిన తనకు కర్ణాటక ఎంతగానో నచ్చిందన్నారు. మాజీ ముఖ్యమంత్రులు నిజలింగప్ప, దేవరాజ అరసు, బీడీ.జత్తిల నుంచి ఎంతో నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత రాజకీయాలపై దృష్టి సారించగా క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



అధికారులతో మాట్లాడుతున్న భరద్వాజ్